క్లుప్తంగా

సుధాకర్‌కు డాక్టరేట్


పల్లికొండ సుధాకర్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక కేపీహెచ్‌ఎల్ డిగ్రీ కళాశాల స్టాటిస్టిక్స్ విభాగాధిపతి పల్లికొండ సుధాకర్‌కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. వేరియస్ ఫజ్జీ టెక్నిక్స్ ఫర్ యాన్ ఆప్టిమల్ స్ట్రాటజీ ఆఫ్ ఎన్ పాలసీ ఎం/ఎం//1 వెకేషన్ క్యూయింగ్ సిస్టమ్ విత్ సర్వర్ స్టార్టప్ అండ్ టైమ్ ఔట్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. సుధాకర్‌ను శనివారం కేపీహెచ్‌ఎల్ కళాశాలలో కళాశాల చైర్మన్ యార్లగడ్డ జగన్మోహనరావు, సెక్రటరీ వి.మురళీ మోహనరావు, కరస్పాండెంట్ కాకర్ల వేణుబాబు, ప్రిన్సిపాల్ ఎన్ గోపీకృష్ణ తదితరులు సన్మానించారు.

భూమి నుంచి వెలికి తీసిన వేంకటేశ్వరుని విగ్రహం


వేంకటేశ్వర స్వామి విగ్రహం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక దొండపాడు సమీపంలో భూమిలో నుంచి వేంకటేశ్వర స్వామి విగ్రహాన్ని వెలికి తీశారు. గోవింద మాలధారుడు ఒకరు సూచించిన బాల అయ్యప్ప క్షేత్రానికి అనుకుని ఉన్న క్షేత్ర భూమిలో ఐదడుగుల లోతు తవ్వగా వేంకటేశ్వర స్వామి విగ్రహం బయల్పడింది. సుమారు అడుగున్నర ఎత్తున ఉన్న ఈ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి, భక్తుల దర్శనార్థం అదే ప్రాంతంలోనే ఉంచారు. నగరంలోని వివిధ ప్రాంతాలతోపాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. అయ్యప్ప క్షేత్రం కమిటీ ప్రతినిధులు శనివారం సాయంత్రం గోవింద భజనలు నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. స్వామివారి ఆలయ నిర్మాణానికి కృషి చేస్తామని కమిటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు గుమ్మడిదల సీతారామయ్య, గుమ్మడిదల కోటేశ్వర రావు, మద్దుల యుగంధర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం రిజర్వేషన్లపై జగన్ భరోసా

నాలుగు శాతం రిజర్వేషన్ల కొనసాగింపుపై హర్షం

ఏలూరు టౌన్: రాష్ట్రంలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ల కొనసాగింపుపై నెల్లూరులో మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ల అమలుపై బీజేపీ తమ విధానాలను స్పష్టం చేసింది. చంద్రబాబు బీజేపీతో జట్టుకట్టటం ద్వారా తన వైఖరిని తెలియజేశారనే అభిప్రాయం ఉంది. ఇక టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే కేంద్రంలో బీజేపీ పగ్గాలు చేతబట్టి ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ రద్దు చేస్తారనే భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ముస్లింలకు భరోసా ఇస్తూ చేసిన ప్రకటనపై ముస్లిం మైనార్టీల్లో హర్షాతిరేకాలు వ్యక్తం మవుతున్నాయి.

జగన్ భరోసాపై ఆనందం

ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టమైన హామీని ఇవ్వటంపై ఏలూరులో ముస్లింలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ కేంద్రంలో మరోసారి అధికారంలోకి రావటం ద్వారా ప్రధానంగా సీఏఏ, ఎన్‌ఆర్‌సీ అమలు చేస్తామంటూ చెబుతోంది. ఈ అంశాలపైనా మద్దతు ఇస్తూ.. ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానని సీఎం జగన్ భరోసా కల్పించడంతో చర్చ ప్రారంభమైంది. టీడీపీకి ఓటు వేస్తే తమ భవిష్యత్తుకు ప్రమాదం తప్పదనే అభిప్రాయం ముస్లిం మైనార్టీల్లో వ్యక్తం మవుతోంది.


ఏలూరు సభలో సీఎం జగన్, చిత్రంలో ఎమ్మెల్యే నాని, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ (ఫైల్)

జగన్‌తోనే ముస్లిం మైనార్టీలు



రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలంతా ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నతోనే ఉన్నారు. ఏలూరు నగరంలోనూ ముస్లింలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. సీఎం జగనన్న ఒక హామీ ఇస్తే కట్టుబడి ఉండే నాయకుడు కావటంతో ఆయన హామీకు విలువ ఉంటుంది. ఇప్పటి వరకు ముస్లింలంతా నాలుగు శాతం రిజర్వేషన్లపై సందేహాలు ఉండగా, జగన్ హామీతో అవన్నీ పటాపంచలయ్యాయి.

– రియాజ్ అలీఖాన్, వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు

వైఎస్ చలవే



దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ నాడు ముస్లిం మైనార్టీలకు తోడుగా నిలుస్తూ పేద ముస్లింల అభ్యున్నతికి పాటు పడుతూ నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. నేటికీ ఆ రిజర్వేషన్ల కారణంగా ఎంతో మంది ముస్లిం యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. ఏలూరు జిల్లాలో ముస్లింలు వైఎస్సార్ సీపీతోనే ఉంటారు. – రాజా అహ్మద్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు

టీడీపీ కూటమితో ప్రమాదం



టీడీపీ కూటమితో ముస్లిం మైనార్టీల భవిష్యత్తు తీవ్ర ప్రమాదంలో పడే పరిస్థితులు ఉన్నాయి. ముస్లిం సంక్షేమానికి, అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తనవంతు కృషి చేస్తుంటే.. చంద్రబాబు మరోసారి మోసం చేసేందుకు అలవికాని హామీలు గుప్పిస్తున్నారు. మాటకు కట్టుబడే నైజం లేని చంద్రబాబును ప్రజలు విశ్వసించరు. సార్వత్రిక ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారు.

– ఖాజా ముగ్దుమ్, ముస్లిం మైనార్టీ నాయకులు, ఏలూరు

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్


బ్యాలెట్ పేపర్లు అందుకుంటున్న ఉద్యోగులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఎన్నికల విధుల్లో ఉన్న వివిధ స్థాయి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ శనివారం ప్రశాంతంగా ప్రారంభమైంది. ఏలూరు నియోజకవర్గానికి సంబంధించి ఏలూరులోని కోటదిబ్బ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫెసిలిటీ కేంద్రం ఏర్పాటు చేశారు. ఉద్యోగులు ఓటు వేయడానికి బారులు తీరారు. రెవెన్యూ, పోలీస్, సిబ్బందితో పాటు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సందర్శించి ఓటు వేయడానికి వచ్చిన వారికి కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఏలూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్ ముక్కంటి, మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ తదితరులు ఆయన వెంట ఉన్నారు. గుర్తించిన ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా తొలి రోజు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 972 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదివారం కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగించనున్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు


రామచంద్రపురంలో జెడ్పీ చైర్‌పర్సన్ ప్రచారం

పెదపాడు: అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందించామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు శివారు రామచంద్రపురంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, వైస్ ఎంపీపీ రెడ్డి స్వర్ణకుమారి, ఎంపీటీసీ కర్రె మరియమ్మ, ఉపసర్పంచ్ చేపేని కృష్ణ, సచివాలయ కన్వీనర్ రెళ్ల రమణ, సంగాపు తిరుపతిరావు, గోకా శంకరరావు, విజ్జి కాళిదాసు పాల్గొన్నారు.

దుష్టకూటమిని చిత్తుగా ఓడిద్దాం

12వ డివిజన్ సభలో ఎమ్మెల్యే ఆళ్ల నాని

ఏలూరు టౌన్: మోసపూరిత హామీలతో వస్తోన్న దుష్టకూటమిని ఓడిద్దామని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ప్రజలను కోరారు. ఏలూరు వన్‌టౌన్ 12వ డివిజన్‌లో శనివారం రాత్రి ఆయన ఏఎంసీ మాజీ చైర్మన్ కురెళ్ళ రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ కాపా రఘు ఆధ్వర్యంలో జ్వాలా మహేశ్వర కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వృద్ధులు, మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తూ ఐదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. మరో పది రోజుల్లో వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుపై రెండు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. మార్కండేయ స్వామి గుడివద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రచార వాహనంపై నుంచి ఎమ్మెల్యే నాని మాట్లాడారు. దుష్టకూటమిని చిత్తుగా ఓడించి మరోసారి సంక్షేమ పాలనకు జై కొట్టాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019లో ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలోని 98 శాతం హామీలను అమలు చేసి చూపించారని చెప్పారు. దేశ చరిత్రలోనే ఏ నాయకుడు చేయని విధంగా జగనన్న రాజకీయ రంగంలోనే తనదైన ముద్ర వేసుకున్నారని వివరించారు. మంచిచేసే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని నిలబెడితేనే భవిష్యత్తుకు భరోసా ఉంటుందన్నారు. ప్రలోభాలకు లొంగిపోవద్దని ప్రజలను కోరారు. ఏలూరులో తమ్మిలేరు వరద ముంపుతో తీవ్ర కష్టాలు పడుతూ ఉండే పల్లపు ప్రాంతాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రూ.80 కోట్లతో తమ్మిలేరు ఏటిగట్టుకు రివిట్‌మెంట్ నిర్మించామని తెలిపారు. రూ.112 కోట్లతో వన్‌టౌన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేశారని చెప్పారు. రూ.525 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు వంటి అంశాల్లో గతంలో ఎన్నడూలేని అభివృద్ధి పనులు చేసి చూపించామని తెలిపారు. ప్రచారంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్మన్, నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బండ్ల మూడి సునీల్‌కుమార్, మార్కండేయ స్వామి గుడి చైర్మన్ జనార్దన్, పార్టీ నాయకులు పట్నాల విజయ్‌కుమార్, కరీం, వల్లూరి రమేష్, ఇరదలాల నాని, పల్లెల బాలకృష్ణ, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.


ఏలూరు టౌన్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని, చిత్రంలో మేయర్ నూర్జహాన్


ఏలూరు టౌన్ : మహిళలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే నాని


ఏలూరు టూటౌన్ : శాంతి నగర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు


ఏలూరు రూరల్ : కోటేశ్వరదుర్గాపురంలో ప్రచారం చేస్తున్న నాయకులు


ఏలూరు టౌన్ : 35వ డివిజన్‌లో ప్రచారంలో నాయకులు లక్ష్మీశారద


ఏలూరు టౌన్ : 45వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పాషా, దినేష్


ఏలూరు టౌన్ : 22వ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ సుధీర్‌బాబు

శాంతి నగర్‌లో ఇంటింటా ప్రచారం

ఏలూరు (టూటౌన్): బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని కోరుతూ స్థానిక 21వ డివిజన్ శాంతి నగర్‌లో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దే అన్నారు. పథకాలు కొనసాగాలన్నా, పేదల బతుల్లో మార్పు రావాలన్నా మరోసారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. పథకాల బ్రోచర్లను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కలువ కొల్లు సాంబ, రవి, డివిజన్ ఇన్‌చార్జీలు విటాల చంద్ర శేఖర్, సుంకర శశి, డివిజన్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కోటేశ్వరదుర్గాపురంలో వైఎస్సార్ సీపీ ప్రచారం

ఏలూరు రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన కొనసాగుతుందని కోటేశ్వరదుర్గాపురం పంచాయతీ సర్పంచ్ వర్రి లక్ష్మీదుర్గ అన్నారు. శనివారం వైఎస్సార్ సీపీ గ్రామధ్యక్షుడు గండి బాలకృష్ణ, వర్రి నారాయణతో కలిసి గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి నేతృత్వంలో గ్రామంలో సచివాలయం, వైఎస్సార్ క్లినిక్ భవనాలతో పాటు నాడు – నేడు నిధులతో పాఠశాల అభివృద్ధి చేశామన్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, కల్వర్టులు, ఓవర్‌హెడ్ ట్యాంక్, తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు చేశామని వివరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లేసి జగన్ ప్రభుత్వాన్ని బలపర్చాలని లక్ష్మీదుర్గ కోరారు. ప్రచారంలో గండి లక్ష్మీప్రసన్న, గండి గవరయ్య, సుధాకర్, గంటా సీతారాములు, వర్రి రమేష్, ఆలిమిల్లి శేఖర్, గంటా రాంబాబు, పూనె ఎడ్వర్డ్, కరణం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

ఏలూరు టౌన్: ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు ఏలూరు నగరంలో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఏలూరు 35వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు సతీమణి గుడిదేశి లక్ష్మీశారద ఆధ్వర్యంలో నార్ని వీరేశలింగం వీధి, కంకణాలవారి వీధుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. 45వ డివిజన్ కార్పొరేటర్ ఇలియాస్ పాషా, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పసుపులేటి దినేష్ ఆధ్వర్యంలో, 22వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, ఆశీర్వదించాలని కోరారు.

14వ డివిజన్ వలంటీర్ల రాజీనామా


రాజీనామా చేసిన వలంటీర్లు, నాయకులతో ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: ఏలూరు 14వ డివిజన్‌కు చెందిన ఏడుగురు వలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. వారంతా ఏలూరు శ్రీరామ్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల నానిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ సేవలను చేరువ చేసిన ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. వలంటీర్లు సేవలను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దారపు అనూష, నాయకులు దారపు తేజ, వైఎస్సార్ సీపీ నాయకులు జి.పూర్ణచంద్రరావు, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.00	01
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	20.15	03
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	02
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	01
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	28

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	01
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	01
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	02
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.30	4800	07
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	03
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	03
ఏలూరు -తిరుపతి	16.00	4830	31
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	20.40	98517	32
ఏలూరు - బీహెచ్ఈఎల్	22.10	98503	30